నా కళ్ళు ఇరవైనాలుగ్గంటలూ పనిచేస్తయ్. నా గుండెలు అనుక్షణం కొట్టుకుంటయ్. నా చేతులు అవిరామంగా తిరుగుతయ్.

గోడపై నా కాపురం. నా పేరు గోడ గడియారం.

ఇక్కడి ఈ గోడకివచ్చి కొద్దిరోజులే అయింది. వెళ్ళిపోతూ వెళ్ళిపోతూ తన గుండెల్ని పిండే వ్యాధినుంచి రక్షించారనే ప్రేమతో లేక భ్రమతో నా గత కాలపు యజమాని నన్నూ, సోదరులనీ తీసుకువచ్చి వీళ్ళకి, ఈ హాస్పిటల్ వాళ్ళకి ఇచ్చాడు. అంతకు ముందర అందరం ఒకేచోట "డింగ్... డాంగ్...డింగ్...డాంగ్.!!" "అలారం... అలారం" "కులాసా...కులాసా" అని గడిపేవాళ్ళం రోజులు.

ఇక్కడకి వచ్చిందగ్గర్నుంచీ కుతూహలం. క్యూరియాసిటీ. ఉత్సాహం. ఉద్రేకం. ఉద్వేగంగా క్షణం క్షణం గడుస్తుంది...నడుస్తోంది నాకు.

ఎదురుగా మధ్యలో సెంట్రల్ మోనిటర్. నా ఎదురుగా మూడు బెడ్లు. నా క్రిందని సరిగ్గా నాక్కనిపించకుండా వినిపించడం మాత్రమే జరిగేచోట ఒక బెడ్. నా కుడి వైపు చిన్న గదివంటిది.— కాని గది కాదు. — ఈ గదీ ఆ జాగా కలిసే వున్నయ్. అక్కడో బెడ్డు.

ఇది హృదయరోగ నిలయం. ఇక్కడ అన్ని ప్రక్కలా గుండెగోడల మారుమూలల చిరు చిరు దారుణాలనుంచి బరువైన ఘోరాలవరకు గురైన పేషెంట్లు!

మోనీటర్‌కి ఎదురుగా కాస్త వాలడానికి వీలైన కుర్చీలో కుర్ర డాక్టరు అతనికి ఎదురుగా మోనీటర్ వున్న టేబుల్‌కి అవతల ఎర్ర పంజాబీసర్స్. ఆ అమ్మాయి ఏవేవో రాసేస్తోంది-ఆ అబ్బాయి ఇంకేవేవో రాసేస్తున్నాడు.

ఔను. ఇది పగలు. పగలు కురవడానికి వీలుపడని పగలు.

మూడు పక్కలమీదా ముగ్గురు పేషెంట్లున్నారు. ముగ్గుర్నీ వైర్లతో మోనీటర్లకి కలిపి వుంచారు. ఈ మోనీటర్ల నుంచి సెంట్రల్ మోనీటర్లోకి వెళ్తాయి హృదయ కండరాల సంకోచ వ్యాకోచ వివరాలు.

అలల వంటివి ఆకుపచ్చ రంగులో.... దిక్కుతోచని జనప్రవాహంలా గబ గబా పరిగెడుతున్నాయి మోనీటర్ మీద.

గుండెలో జరిగే విద్యుత్ క్రియల ఫలితాలని చూపించే రేఖలివి. ఈరేఖలవివరాల్లో అప్పుడప్పుడు కలిగే స్వల్పమైన మార్పులు జరగబోయే, లేక జరుగుతున్న ప్రమాదాలకి సూచికలు.

అన్నిరేఖలూ ఒకేలా అర్థంలేనట్టు కన్పిస్తున్న వాటిలో అనేక రకాలున్నాయి. విన్న పేరు వినకుండా వింటున్నాను. కానికొన్ని కొన్ని పదాలు సర్వసామాన్యంగా విన్పిస్తుంటాయి. అందులో ఎక్టోపిక్సు ఒకటి.

ఈ ఎక్టోపిక్సువున్నా పర్వాలేదన్నట్టుగా వుంటున్నారు వీళ్ళు 'ప్రమాదం ప్రమాదం' అన్నట్టుగాకూడా వుంటున్నారు అంటే ఇవి కొన్నికొన్ని సార్లు ప్రమాదకరమూ కొన్ని సార్లు ప్రమాదరహితమూ అన్న మాట. ఏమిటో వివాదాస్పదంగా వున్నట్టూ స్పష్టంగా చెప్పాలంటే అస్పష్టంగా వున్నట్టూ అన్పించడంలేదూ!!

మొదటిసారి నేను ఈ ఎక్టోపిక్సు గురించి విన్నప్పుడు, ఆ చెబుతున్న డాక్టరు ముఖం.... అదుర్దా.. చెమట బిందువులూ.. గొంతులో వణుకూ విన్నా. నా గుండెలు కూడా దడదడ లాడడం ప్రారంభించాయి.

నరమానవుణ్ణి కాని నాకే ఇలా గుండె గొంతుకలోన కొట్లాడితే, మనుషులకి మగువలకీ విస్మయం, అభయం ఎలా వుంటాయి?

మొదట విన్నపుడు కలిగిన భయం. తర్వాత ఎన్నిసార్లు అభయం ఇచ్చినా కనీసం సందేహంలా నైనా మిగిలి వుంటుంది.

ఇలాంటి నా లెక్చర్లని ఆ కాసేపు ఆపి అదిగో వాళ్ళని విందాం—

పంజాబీ పర్సుపిల్ల కుర్ర డాక్టరు భుజం మీద కొట్టింది. మనవాడు చేతులు ముడుచుకున్నట్టు మొఖం పెట్టి. "మంచిది కాదునీకే" అన్నాడు

"అంటే!" అంది.

"ఆలోచించుకో" అన్నాడు.

"నేనెవర్నీ లక్ష్యపెట్టను" అంది. ఆ అమ్మాయి నిర్లక్ష్యం ఆ అమ్మాయి నిలబడ్డ తీరులోనే కన్పిస్తుంది. ఆ అమ్మాయి కళ్ళలో కన్పిస్తుంది.


ఈ నిర్భీతికి కారణం అనుభవంలేకపోవడం అన్న విషయం ఇంకా ఆ అమ్మాయికి తెలీదు.

కాని భయంలేని మనిషిలేడు అని నాకి మధ్య తెలుస్తోంది. మళ్ళీ నేను మాట్లాడుతున్నాను మధ్యలో.

వీళ్ళ సంభాషణా. ప్రవర్తనా ఎటు దారి తీసునో కాని అకస్మాత్తుగా తలుపుతోసుకుని లోపలికి ప్రవేశించాడు కన్సల్టెంట్—అంటే సీనియర్ డాక్టరు.

అబ్బాయి నిలబడ్డాడు. అమ్మాయి సర్దుకుంది.

ఈ కన్సల్టెంట్స్‌ని చూస్తేగాలి దుమారం గుర్తొస్తుంది. వీళ్ళు నేలమీద నిలబడరు. గోడకి ఆనుకోరు. పగలూ, రాత్రీ ఒకటే పరుగు. కనీసం పేషెంట్సుని సరిగా చూసే పాటి సమయంకూడా వున్నట్టు కన్పించదు. శ్రమించడమే కాని విశ్రమించడం ఎరగని



# ఐసీ సీయూ 'మెడికోన్మ్యామ్'

వాళ్ళు. వీళ్ళకి ఇరవై నాలుగ్గంటలూ పేషెంట్స్ ప్రాక్టీసూ అర్థమెటిక్ లెక్కలు.

'ఎలావున్నారు పేషెంట్స్?' అన్నాడు.


కుర్రాడు చిలక పలుకులు పలికాడు. అమ్మాయి తను చెప్పవలసింది చెప్పింది.

'గుడ్ లక్' అని వెళ్ళిపోయాడు కన్సల్టెంటు.

ఎవరికి? దేనికి? గుడ్ లక్! అర్థంకాదు.

మొదటి పేషెంటు పేరు మన్ మోహన్ క్రిష్ణ. వయసు 32 సంవత్సరాలు. గుండెలో తీవ్రమైన నొప్పి ఒకరాత్రి బయలుదేరింది. స్మోకింగ్ చెయ్యడట. అప్పుడూ అప్పుడూ పదిహేను రోజులకొకసారి మాత్రం తాగుతాడట. బిజీ వుద్యోగం. అందమైన భార్య. సరిపోయినంత ఆస్తి ఇతని సొత్తులు.

ఆ కుర్రవాడు అప్పట్నుంచీ మన్ మోహన్ రోజంతా తన భార్యని మరీ మరీ లోపలికి రమ్మని పిలుస్తాడు.పాపం భార్య ఏంచే



స్తుంది? రావడానికి కుర్ర డాక్టరు పెర్మిషన్ అవసరం. మరి ఇతగాడు ఆవిడ్ని మాటి మాటికి లోపలికి పోవడానికి వీల్లేదు, పాయంత్రం మాత్రమే అంటాడు. పోషిస్తాడు,గర్జిస్తాడు ఆఖరికి కోప్పడ్డాడు కూడా.

గుండెనొప్పి తీవ్రమైనది ఆ రోజున. గుండె లోపలి విద్యుత్తరంగాలు రికార్డు చేశారు: ఈసీజీ తీశారు. "ఎక్స్టెన్సివ్ ఏన్‌టీరియల్ ఇన్‌ఫార్క్షన్" అన్నారు. గుండె ముందు వైపు వుండే గోడగోడంతా పోయిందన్నారు.

ఇతనికి చెప్పం కనక నువ్వు ఏడ్వడానికి కూడా వీల్లేదన్నారు అతగాడి భార్యతో.

ఏడ్వలేక, నవ్వలేక ఏం చెయ్యాలో తెలీక అతగాడి భార్య రోజుకో చీరె కట్టుకు వస్తోంది. కుర్ర డాక్టరు అపుడూ అపుడూ గుటకలు వేస్తున్నాడు. మళ్ళీ సర్దుకుంటు న్నాడు.

"డాక్టర్ నా భార్యని కూడా వుండ నివ్వండి" అంటాడు మన్ మోహన్ క్రిష్ణ. వుండివుండి గుండె పట్టుకుంటాడు. నిజంగా నొప్పివుందో. లేదో తెలీకుండా పోయింది తనకి.

రెండవ పేషెంటు పేరు ఏదో తెలీదు. అంటే గుర్తురావడం లేదు. కస్మీరీ గేటు దగ్గర బట్టలషాపుట. ఇతను కూడా యువకుడే. వయసు 45 ఏళ్ళదాకా వుంటుంది. ఈసీజీ తీసి ఎక్స్టెన్సివ్ ఏన్‌టీరియర్ ఇన్‌ఫార్క్షన్ అన్నారు.

ఈయన సిగరెట్ కాల్చడు. తాగడు. సుగర్ జబ్బుగానీ, బ్లడ్ ప్రెషరుగానీ లేవు. వంశపారంపర్యంగా వచ్చిన సూచనలు కూడా లేవు

ఏమిటో మానవుడు తెలిసినన్ని తలుపులు తెరిచి రహస్యాలు తెలుసుకున్నా మొత్తం తలుపులు ఎన్నో తెలీనపుడుఎన్ని తలుపులు తెరవగలడు?

మూడో పేషెంటు ముసలివాడు బాగా. ఊపిరి తిరగడంలేదని వచ్చాడు. గుండెలో

## సుభాషితాలు

జీవితం ఒక నడిచే నీడ
—షేక్స్పియర్

* * *

ప్రజాభిప్రాయాన్ని మించిన అసత్యం ఈ లోకంలో మరొకటి లేదు.
—కార్లయిల్

* * *

పవిత్రమైన స్త్రీ తేజస్సుకు వ్యభిచారి కంపిస్తాడు.

సత్యముతో తులతూగునది మరియొకటి లేదు.
—గాంధీజీ

* * *

స్త్రీకి స్త్రీత్వం పురుషుని ముందే జ్ఞాపకాని కొస్తుంది.
—శీలా వీర్రాజు

* * *

ఏకాకిగా నిలిచి వుండేవాడే ఈ ప్రపంచంలో కెల్లా బలవంతుడు.
—ఇబ్సెన్

* * *

ధర్మమును మనము నాశనం చేసినచోట మనము ధర్మముచే నాశనము చేయబడుదుము.
—కాళిదాసు

* * *

రాజకీయాలు రక్తపాతంలేని మహాయుద్ధాలు. యుద్ధాలు రక్తపాతంతో కూడిన రాజకీయాలు.
— మావో

* * *

ధనవంతుడు తనకు తోచినపుడు, బీదవాడు తన చేతి కందినపుడు భుజిస్తాడు.
— సర్ డబ్ల్యు రానడే

* * * *

తాత్వికులు ప్రపంచానికి వ్యాఖ్యానం మాత్రమే చెప్పారు. ప్రపంచాన్ని మార్చటం మనవంతు.
— కార్ల్‌మార్క్స్

* * *

సృష్టికి శోభనిచ్చేది సంసారియే-సన్యాసి కాదు.

* * *

నిజం రెండు రకాలుగా వుంటుంది.
— జస్టిస్ షా

* * *

అనుకరణను మించిన పొగడ్త లేదు.
— కె. ఆర్. మల్కానీ

సేకరణ : సోమగాని సత్యనారాయణ

నొప్పి వుందని నామమాత్రంగానైనా చెప్పలేదు. మామూలుగా ఈసీజీ తీస్తే 'ఇన్ఫీరియల్ ఇన్‌ఫార్‌క్షన్' వుందని తెలిపింది.

మామూలుగా ఇచ్చే ఇంజక్షన్లకి, ఆక్సిజన్‌కి, మూసివేయబడిన ఆ వాతావరణానికి నీలంగా రంగులు వున్న గోడలను చూసీ ఆ ముసలాయన మురిసిపోయేడు. "పిలవగానే పలికే డాక్టరూ, సిస్టరూ" అని సంతోషించేడు

చుట్టాలనీ, చూపరులనీ లోపలికి రానివ్వరని నిక్కచ్చిగా కుర్ర డాక్టరు చెప్పినపుడు మంచి మంచి పద్ధతులు బేషుగ్గా వున్నాయని మెచ్చుకున్నాడు

నాలుగో బెడ్‌మీద ఒక ఏంజినా పేషెంటు వున్నాడు. ఈయనకి అలసినా, అరిచినా గుండెల్లో నొప్పి వస్తుంది. ఈయన ఎడా పెడా సిగరెట్లు తాగుతాడు. రాత్రంతా మేలుకోవడం ఈయనకి నిత్యకృత్యం. తాగడంలో రూలూ, రెగ్యులారిటీ లేదు. ఈయన చిన్న సైజు బ్లడ్ ప్రెషర్ పేషెంటు. వుప్పు వదిలి వుండలేడు

అందువలన ఈయనకి చీటికీ మాటికి గుండె నొప్పి వస్తుంది.

ఈసారి ఈసీజీలో మార్పులు కొత్త అనుమానాస్పదంగా వున్నాయని అబ్జర్వేషన్ కోసం చేర్చారు.

అయిదోనంబర్ బెడ్‌లో ప్రస్తుతం ఎవరూ లేరు. ముందో అమ్మాయి వుండేది. ఆ అమ్మాయి గుండె "ఆహిస్తా, ఆహిస్తా" అని మహ్మద్ రఫీ పాటలా కొంతసేపు మెల్లగానూ, 'చాహెకోయి ముఝె జంగ్లీ కహే' అని ధడక్ ధడక్‌మని కొట్టుకోవడమూ చేసేది. "సిక్ సైనస్ సిండ్రోమ్" అని పేరుపెట్టి ఆ అమ్మాయిని కూడా వుంచారు అబ్జర్వేషన్‌కి. నిన్ననే పంపించేశారు- కారణమేమీ కనిపించక "వైరల్ మయోకార్డయిస్" అని పేరుపెట్టి.

ఐసీసీయూలో (ఇంటెన్సివ్ కరోనరీ కేర్ యూనిట్) అడ్మిట్ అయిన ప్రతీ పేషెంటుగురించీఅయిదు ముఖ్య విషయాలు గుర్తించి కాగితం మీద రాయాలంటుంది చిన్న లేడీ కన్సల్టెంట్. అందులో తాగుతాడా తాగడా అన్నది ఒకటి.

అమెరికా పుస్తకాలుతప్ప మన పుస్తకాలు అసలు ముట్టని కుర్ర డాక్టరు ఈ లేడీ డాక్టరుకేం రాదంటాడు. "అంటే నా కంటే రెండు ముక్కలు రావొచ్చు. నాకంటేఆరేళ్ళ అనుభవానికి రావాల్సినంత రాదు. ఉదాహరణకి ఈ తాగడమే తీసుకో. ఆల్కహాల్‌కి మయోకార్డియల్ ఇన్‌ఫాల్‌క్షన్‌కి ఏమీ సంబంధం లేదు. అని ఇక్కడ స్పష్టంగా రాసేడు" అన్నాడు పంజాబీ ఎర్రనర్సుపిల్ల భుజంమీద ఓ చరుపు చరిచి.

టేబుల్ మీద వున్న 'కార్డియో వాస్కులార్ డయగ్నోసిస్ ఎండ్ థిరపీ' అనే పుస్తకం తీశాడు.

'చూడు చిన్నగావున్నా ఎంత ముద్దుగా వుందో' అన్నాడు. 'నీలా!' అని యాడ్ చేశాడు.

"ఏమన్నావ్?" అంది.

"నీలా ముద్దుగా వుంది అన్నాను" అన్నాడు.

"కాని ఒక్కటే తేడా. ఈ పుస్తకాన్ని నా ఇష్టం వచ్చినపుడు ముద్దుపెట్టుకోవచ్చు. కాని నిన్ను కుదరదుకదా" అన్నాడు.

ఆ అమ్మాయి పకపకా నవ్వింది.

ఆమె బుగ్గల్లో ఎర్రదనం, సిగ్గూ, ఆమె కళ్ళల్లో అతనంటే బహుశా అతని మాటలంటే ఇష్టమూ స్పష్టంగా మెరిశాయి.

"ఏం?" అంది ఆ అమ్మాయి.

"మనసా కవ్వించకే నన్నిలా" అని తెలుగు పాట పాడాడు.

"ఏంటి అంటున్నావ్?' అంది.

"ఏమీ లేదు. ఈ పేషెంట్లు లేకుండా నువ్వూ నేనూ మాత్రమే వుంటే అని ఆలోచిస్తున్నాను" అన్నాడు.

"డాక్టర్" అని పిలిచాడు బెడ్ నంబర్ వన్: మన్‌మోహన్ కిషన్.

"ఎస్" అని నడిచాడు కుర్ర డాక్టరు.

"ఆర్‌యు బిజీ?" అని అడిగాడు మన్‌మోహన్.

ఏమనాలో తెలియకపోయినా, అప్రయత్నంగా అలవాటులా "నో" అని వచ్చింది నోటినుంచి.

"కూర్చోండి డాక్టర్" అని తన పక్కమీద చూపించాడు.

"పరవాలేదు చెప్పండి. నిలబడ్డం మాకు అలవాటే" అని అంటూ ఎర్రపిల్లవైపు చూశాడు. ఆ చూపులో 'ఇవాల్టికి వీడి స్టోరీ పూర్తికాదు. మన స్టోరీ మొదలుకాదు' అన్న భావం వుంది.

ఆ అమ్మాయి నిట్టూర్చినట్టు నడిచింది ప్రక్కగదిలోకి.

మన్‌మోహన్ మొదలుపెట్టాడు "తను కాలేజీలో చదివే రోజుల్లో...."

కుర్ర డాక్టరు కసిగా అడ్డు తగిలాడు "ఏం చదివారంటూ...."

"బీ. కాం." అన్నాడు.

ఆ రోజుల్లో తను చాలా ఫ్లర్టింగ్ టైప్ మనిషినని స్పష్టంగా చెప్పాడు.

కుర్ర డాక్టరు వినడం ప్రారంభించాడు.

"నేను చాలామంది అమ్మాయిల్తో తిరిగాను. ఒక విధంగా చెప్పాలంటే ఆడదాని పవిత్రతమీద నాకు నమ్మకంలేదు. అవకాశం లేనివాళ్ళు మాత్రమే పవిత్రంగా వుంటారని నా వుద్దేశం. కాని నా భార్య

పవిత్రంగా వుండాలని కూడా నా కోరిక. నేను స్కూటర్ మీద నా భార్యతో కూడా వెళ్ళేటపుడు ఎవరైనా నా భార్య వైపు కళ్ళార్పకుండా చూస్తే నా రక్తం కుతకుత వుడికిపోయేది. వింటున్నారా డాక్టర్? ఇదీ నా మనస్తత్వం...." అని ఏదో చెప్పబోయాడు.

ఇంతలో లోపలికి మిసెస్ మన్ మోహన్ ప్రవేశించింది.

పూర్తిగా ఆకుపచ్చరంగు దుస్తుల్లో గులాబీరంగు శరీరంతో మిలమిలా మెరిసిపోతోంది.

ఆమె మీద నుంచి కదలని చూపుల్తో, చెవిలో మన్ మోహన్ చెప్పిన మాటలూ ఈ రెంటిమధ్య సమతాస్థితికి చేరడానికి కాస్త టైము తీసుకున్నాడు కుర్రడాక్టరు.

వెళ్ళి తన కుర్చీలో కూర్చున్నాడు.

టేబిల్ పై ఎదురుగా ఎర్రగా వున్న పుస్తకం తీసుకున్నాడు అందులో గుండె పోటుకు గురైన పేషెంట్లకు ఇవ్వవలసిన సలహాల గురించిన ఛాప్టరు తీసి చదవడం ప్రారంభించాడు.

తెలిసిన విషయాలను గురించి చదువుతున్నప్పుడు కూడా కొత్త కొత్త కోణాలు ఇంతకుముందు మనం గమనించనివి ఎలా వుంటాయో ఆశ్చర్యపోతూ చదువుతున్నాడు.

చిన్న వయసులో ఇన్ఫార్క్షన్ కు గురైనవారికి ఇవ్వవలసిన సలహాల్లో శృంగార జీవితానికి, సెక్సుకి సంబంధించినవి కొన్ని.

"సెక్సు కంప్లీటుగా కట్" అనరాదట. అలాఅంటే వ్యాకులత వ్యాపించి వ్యాపించి వాని మెదడుని పూర్తిగా కలచివేస్తుందిట.

మరి బలహీనమైన గుండెతో వుద్రేక


శ్రీ శ్రీనివాస వారి
నవనవలా వాటికలు!
విజ్ఞాన దీపికలు!

శ్రీమతి ఆరెకపూడి (కోడూరి) కౌసల్యాదేవి
సౌభాగ్యలత రూ. 20/-
(జ్యోతి మాసపత్రిక సీరియల్)

లల్లాదేవి హర్రర్ స్నేక్ థ్రిల్లర్
కళింగ నాగు రూ. 20/-
(డైరెక్ట్ నవల)

డా|| సి. ఆనందారామం
నీటి సెగలు రూ. 20/-
(ప్రభ వారపత్రిక సీరియల్)

గిరిజశ్రీ భగవాన్ (డైరెక్ట్ నవల)
ప్రేమ సంఘర్షణ రూ. 16/-

కురుమద్దాలి విజయలక్ష్మి
అగాధాల అంచులలో రూ. 16/-
(జ్యోతి వారపత్రిక సీరియల్)

శ్రీ శ్రీనివాస పబ్లిషింగ్ హౌస్
ఎటి. అగ్రహారం, గుంటూరు-4

Bachi





తలలు రెండూ కలిసినప్పుడు
పేలకు లభిస్తుంది కొత్త నివాసం

స్కూలు గాని, ఇల్లు గాని, థియేటరు గాని కావచ్చు పేలు వ్యాప్తిచెందటానికి ఇదే అవకాశం.
లైసిల్ లో ఆల్కహాల్ లేదు.
ఇతర పేల మందులవలే లైసిల్ ఇగిరిపోదు. ఇది మీ తల, జుట్టులో ఉండే తేమను, పోషణనిచ్చే ముఖ్యమైన నూనెలను లాగేసి జుట్టు పొడిగా, బిరుసుగా తయారయేలా చేయదు. చుండ్రు పట్టనివ్వదు.
లైసిల్ ఆయుర్వేద పద్ధతిలో రూపొందించిన నూనెలు గలది
సువాసనచిందే లైసిల్ పేలనూ, ఈళ్ళనూ చంపివేసే పనేగాక తలకు, జుట్టుకూ పోషణను సమకూర్చి చుండ్రు పెరగకుండా చేస్తుంది.
ఎందరెందరో డాక్టర్లు లైసిల్ వాడమని సలహా ఇస్తారు.

సత్వరం సురక్షితం ఫలప్రదం


గణేశ్ నగర్, చించ్‌వాడ్, పూనా-411 033




సుజానిల్స్
లైసిల్
సుగంధిత పేల సంహారిణి

Expresso/SCI/80/TL






SUN
HEATER PLUGS

SIMPLE DESIGNERS

SOLE DISTRIBUTORS FOR A.P.
RAO AUTO SPARES
GOVERNORPET VIJAYAWADA-520 002
PHONES: 72287 & 62286

# కేంటీన్ కుక్

విస్సిగాడి చెల్లెలు పెళ్ళికి వెళ్ళాను. వాడు నా క్లోజ్ ఫ్రెండ్! పెళ్ళి ఏర్పాట్లలో నేను సహాయపడ్డాను. గాడిపొయ్యి దగ్గర సుబ్బారావు కనిపించాడు.

"ఇతనే పెళ్ళివంటలు చేస్తాడు...." అన్నాడు విస్సిగాడు.

ఖర్మరా బాబూ అని నుదురు కొట్టుకున్నాను. ఎందుకంటే సుబ్బారావు మా ఆఫీస్ కాంటిన్లో వంటవాడు. వాడు చేసిన ఇడ్లీలు తిన్నవాళ్ళు ఇక జన్మలో ఇడ్లీ తినం అనిఒట్టు పెట్టుకుంటారు. వాడు చేసే టీకి, మంచినీళ్ళకు తేడా చెప్పగల్గిన వాళ్ళకు నోబెల్ ప్రైజు ఇవ్వవచ్చు.

విస్సిగాడిని దూరంగా పిల్చి,

"వీడెక్కడ దొరికాడురా!....వంటలు తగలేస్తాడు చూడు....అన్నాను.



ఆ మాటలకు వాడూ ఖంగారుపడ్డాడు. కానీ చెయ్యగల్గేది లేదు.

పెళ్ళిభోజనం చేసిన వాళ్లంతా వంటలు చాలా బాగున్నాయని అంటుంటే-ఎందుకో నమ్మబుద్ధికాలేదు నేనుకూడా వడ్డనలో వున్నానుకనుక నేను రుచి చూడలేదు. ఆఖరి పంక్తిలో నేను భోజనం చేశాను.

చాలా ఆశ్చర్యం వేసింది. ఆ వంటలు అద్భుతంగా వున్నాయి. ప్రతీ ఐటమూ గొప్ప రుచిగా వుంది.

"ఏరా.... సుబ్బారావు బాగానే చేశాడు. వంట. నువ్వు భయపెట్టావు." అన్నాడు. విస్సిగాడు.

ఏం జవాబు చెప్పాలో తెలియక పీళ్ళు నమిలాను.

తర్వాత సుబ్బారావుని కల్చి-

"చాలా బాగుంది వంట.. నీ కాంటీన్ పదార్థాల రుచి తెలిసి వంట బాగోదనుకున్నా" అన్నాను

సుబ్బారావు నవ్వాడు.

"భలేవారు సార్. అది గవర్నమెంటు కాంటీన్.ఎలా చేసినా అడిగే నాథుడు లేడు. పైగా పది సంవత్సరాలుగా ప్రమోషన్ లేదు నాకు. విరక్తి కల్గివున్న నేను వంట బాగా ఎందుకు చెయ్యాలి!. ఈ పెళ్ళి అలా కాదు. ఇందులో నా వ్యక్తిగతమైన బాధ్యత వుంది." అన్నాడు.

— పాలకూర సీతాలత

పూరితమైన ప్రక్రియలు జరపడం ఎంత వరకూ సబబు? దీనికి సంబంధించిన డిస్కషన్ని చదువుతూ కుర్చీలో వెనక్కి-వాలి ఆలోచిస్తున్నాడు కుర్రడాక్టరు.

మళ్ళీ "డాక్టర్!" అని పిలిచాడు మన్మోహన్.

ఈసారి కాస్త క్యూరియాసిటీతో నడచి అతని దగ్గరికి వెళ్ళాడు కుర్రడాక్టరు.

ఒక విధంగా చెప్పాలంటే మన్మోహన్ తన సమస్యని చాలా స్పష్టంగా వివరించాడు. తన సందేహాల్ని సూటిగా సూచించాడు.

తనకి స్త్రీలమీద సమ్మకం లేదన్న విషయం ఇందాకే స్పష్టం చేశాడు కనుక—

ఇలా అన్నాడు: "నా భార్యే కనుక నా బలహీనమైన పరిస్థితివలన తన బలహీనతలకు లోనయి అటువంటి. ఇటువంటి పరిస్థితిలో పడడం నేను ఎంత మాత్రమూ సహించలేను. ఈ విషయమే నన్ను ప్రతీ క్షణం తినేస్తోంది. అందుకనే నా భార్య నా ప్రక్కనే వుండాలని కోరుతున్నాను."

కుర్రడాక్టరు తనకు ఆడవాళ్ళమీద వుండే అభిప్రాయాల్ని గురించి ఆలోచించడం లేదు.

ఆటోమేటిగ్గా నటించడం ప్రారంభించాడు.

భారతీయ స్త్రీలూ, వాళ్ళ పవిత్రతా,ఇండియన్ ట్రెడిషన్-దాని ప్రభావం. తన వుద్దేశ్యంలో అతని మిసెస్‌పట్ల (అవిడ స్లీవ్‌లెస్‌లూ, లోనెక్ పైపు తన చూపులూ మైనస్‌చేసి) తన మనసులో మెదిలే గౌరవ భావం చెప్పాడు.

ఒక నిమిషం ఆగి మళ్ళీ ఇలా అన్నాడు: "ఎన్ని అడుగులు ముందుకు వేసినా భారతీయ మహిళ భారతీయ మహిళే."

ఇలా అనడంతో అతని మనసులో భారతీయ మహిళల ఇన్‌హిబిషన్స్, భయాల పట్ల ఆప్యాయత నిజంగానే పెల్లుబికింది.

ఆపైన సైంటిఫిక్ విషయాల్ని సులభమైన భాషల్లో వివరించాడు. సెక్స్ విషయంలో అతను (మన్‌మోహన్) ఎంత మాత్రమూ బలహీనుడుకాడు అన్న విషయంలో వీలయినంత నమ్మకాన్ని కలిగించాడు. కావాలంటే ఎర్రపుస్తకం చదవమన్నాడు. ఏదో ఒక వాక్యం చదివి వినిపించాడు.

* * *

రెండు మూడు రోజుల తర్వాత మన్‌మోహన్ కిషన్‌ని వార్డుకి షిఫ్ట్ చేశారు. అప్పుడూ అప్పుడూ శ్రీమతి మన్‌మోహన్ లిఫ్ట్ దగ్గర కనబడిందనీ. అదనీ. ఇదనీ కుర్రడాక్టరు అంటూ వుండేవాడు. ఆ తరవాత వాళ్ళ గురించి మాట్లాడలేదు. అంటే వాళ్ళు ఇంటికిపోయి వుండాలి.

* * *

రెండవ నంబర్ పేషెంటు. ఎక్స్‌టెన్సివ్ ఏంటీరియర్ ఇన్‌ఫార్‌క్షన్. ఏ విధమైన కారణం కనబడని పరిస్థితి.

ఈయన వలన ఎక్టోపిక్స్ ఎంత భయంకరమైనవో తెలుసుకున్నాను.

ఎక్టోపిక్స్ గబగబ లెక్క లేనన్ని వచ్చాయి. రకరకాలవి వచ్చాయి ఇతనికి.

రెండురోజులు డ్రిప్ట్ పెట్టారు.

మందులు ప్రారంభించారు.

ఏం చేసినా ఎక్టోపిక్కు అందరి బుర్రల్నీ తినేశాయి.

ఈయనకోసం ఈయన బంధువులు నగరంలోవున్న ప్రముఖ, అప్రముఖ, తెలివైన, తెలివితక్కువ, అందరు డాక్టర్లనీ పిలిచారు "రండి రండి చూడండ"ని.

వాళ్ళకేం వచ్చినవాళ్ళు వచ్చినట్టు "టింగురంగా" అని తమతమ ఫీజులు తీసుకుపోయారు.

ఒకరు ఈ మందు ప్రారంభించండి అని రాసిపోతే ఒకళ్ళు ఈ మందు మానివేయండి అని రాసిపోయారు.

చివరకు పేషెంటుకు దక్కిన మందులు పంజాబీ నర్సుపిల్ల, కుర్రడాక్టరు ఛాయిస్‌లమీద దక్కినవి.

ఒక ఎక్స్‌పర్ట్ డాక్టరు. "ఇది ఐడియల్ కేస్ ఫర్ పేసింగ్" అన్నాడు.

"పేసింగ్ ఈజ్ వేస్టు" అన్నాడు మరొకాయన.

ఒక వుదయం ఎక్టోపిక్కు ఉధృతంగా వ్యాపించి. అకస్మాత్తుగా ఘోరమైన స్థితిలో పడ్డాడు. దీన్నే వీ. ఎఫ్ (V. F.) అంటారుట.

"వీ. ఎఫ్ వీ. ఎఫ్" అని అర్చి. డీఫిబ్రిలేటరుతో పేషెంటుకి షాకు కొట్టాడు కుర్రడాక్టరు.

ఆగిపోయిన గుండె పనిచేస్తుందన్న విషయం మొదటిసారిగా గమనించాను.

క్రమక్రమంగా కోలుకోసాగాడు పేషెంటు.

రోజులు గడుస్తున్నాయ్.

* * -

"ఇలస్ట్రేటెడ్ వీక్లీ"వాళ్ళు గుండె జబ్బులు-రక్తనాళాలకి సంబంధించిన శస్త్రచికిత్సమీద ఒక ప్రత్యేక సంచిక వేశారుట. అది విడుదలైన వారం పదిరోజుల్లో ఢిల్లీ, బొంబాయి మొదలైన పెద్ద నగరాల్లో గుండెనొప్పులతో డాక్టర్లని దర్శించే పేషెంట్ల సంఖ్య విపరీతంగా పెరిగిపోయిందట.

ఈ విషయాన్నే గేటు దగ్గర నిలబడి

# పరిశోధనా మార్గం



ప్రఖ్యాత శాస్త్రజ్ఞుడు థామస్ ఎడిసన్‌కు విందులన్నా వినోదాలన్నా నచ్చేవి కావు. ఒక రోజు సాయంత్రం ఒకవిందుకు వెళ్ళవలసివచ్చింది. ఎడిసన్ అక్కడికి వచ్చిన వ్యక్తులు ఏవేవో పనికిరాని విషయాలు పిచ్చాపాటీగా చెప్పుకుంటున్నారు. ఇంకా విందు ఆరంభం కాలేదు. ఎడిసన్‌కు చాలా విసుగ్గా వుంది. ఎలాగైనా అక్కడి నుంచి తప్పించుకొని తన లేబరేటరీకి వెళ్ళిపోవడానికి ఆలోచిస్తూ గుమ్మం దగ్గర పచార్లు చేస్తున్నాడు ఇంతలో విందు ఏర్పాటు చేసిన వ్యక్తి వచ్చి ఎడిసన్‌ను చూసి "హలో! ఎడిసన్‌గారూ? మీరిక్కడకు వచ్చినందుకు చాలా సంతోషంగా వుంది. "ఇప్పుడు మీరు దేన్నిగురించి పరిశోధన చేస్తున్నారు" అని ప్రశ్నించాడు.

"బయటికి పోయే మార్గం గురించి" అన్నాడు ఎడిసన్ పరాకుగా.

సేకరణ:

ఈదుపల్లి వెంకటేశ్వరరావు

ఇద్దరు కన్సల్టెంట్లు మాట్లాడుకుంటున్నారు.

ఆ విషయం మాట్లాడుకుని కన్సల్టెంట్లు బయటికి నెమ్మదిగా నడుచుకుంటూ వెళ్ళిపోయారు.

కుర్ర డాక్టరూ. ఎర్రనర్సూ టేబిల్ దగ్గర కూర్చుని చుక్కలూ, గీతలూ, గళ్ళూ ఆట ఆడుకుంటున్నారు ఆవేళ్టిపని అయిపోవడంవలన.

"నేను గెలిస్తే నువ్వు నాకు టాఫీకంటే పెద్ద టాఫీ ఇవ్వాలి. నేను ఓడిపోతే నీకు నేను ఇస్తాను" అన్నాడు కుర్రడాక్టరు.

టాఫీకంటే పెద్ద టాఫీ అంటే—?"

"తెలీదా?!" అన్నాడు గమ్మత్తుగా నవ్వుతూ.

"ఊహుఁ"

"స్వీట్. స్వీట్. కే....ఒకే...." అన్నాడు.

ఆ అమ్మాయికి అర్థమయీ. అర్థంకాని సందేహం.

ఎందుకయినా మంచిదని. "నో" అంది.

"నో అంటే నే ఆడను పో" అన్నాడు కుర్ర డాక్టరు.

"ఆరెంజి డ్రింకు ఆరెంజి డ్రింకు పందెం" అంది ఆ అమ్మాయి.

"టాఫీ టాఫీ పందెం" అన్నాడు కుర్ర డాక్టరు.

"సరే టాఫీ టాఫీ పందెం" అంది అమ్మాయి నవ్వుతూ.

ఇద్దరూ ఆటలో పడ్డారు.

ఆ రోజు ఆ మూడు ముఖ్య విషయాలూ జరిగాయి.

ఒకటి-మూడో పేషెంటు ముసలాయన డిశ్చార్జి అయాడు పుదయం.

రెండు—మధ్యాహ్నం ఐ సి సి యూ లో ఎవరూలేని సమయంచూసి రెండవ నంబర్ బెడ్ పేషెంట్ తన భార్యని ముద్దు పెట్టుకున్నాడు. ఎవరూ లేరనుకున్నాడేమో.కాని కుర్రడాక్టరు చూశాడు. కాస్త కసిరేడు అతని భార్యని.

ఆవేశమూ. ఉద్రేకమూ వున్నాయో. ఆప్యాయతా అనురాగమూ వున్నాయో అతనిలో ఆ క్షణంలో నాకైతే తెలీదు.

మరో పావుగంటకి మళ్ళీ వీ. ఎఫ్. వీ. ఎఫ్ అని అర్చారు. మళ్ళీ మామూలు తతంగమంతా చేశారు....కాని ఈసారి మాట దక్కలేదు. ఫలితం కన్పించలేదు.

రెండవ నంబర్ పేషెంటు మరిక లేడు.

నిజంగా అతనిలో కలిగిన ఎగసిన ఉద్రేకమే ఇందుకు కారణమా?!

ఈ విధంగా ఐసీ సీయూ ఖాళీగా వుండడం వలన కుర్రడాక్టరూ. ఎర్ర నర్సూల మధ్య చుక్కలూ. గీతలూ.గళ్ళూ ఆట బ్రహ్మాండంగా సాగుతోంది.

అకస్మాత్తుగా మూడో ముఖ్య విషయం జరిగింది.

సాయంత్రం ఏడున్నరకి కుర్రడాక్టరు డ్యూటీ పూర్తయే వేళకి మన్‌మోహన్ కిషన్ మళ్ళీ విపరీతమైన గుండెనొప్పితో వచ్చాడు. అడ్మిట్ చెయ్యవలసి వచ్చింది. "ఈ సీజీలో జరిగిన మార్పులు మామూలు స్థితికి రాకుండానే మళ్ళీ రావడం వలన ఇది నిజమైన హార్ట్ ఎటాకా? అన్నది చెప్పలేం" అంది చిన్న లేడీ కన్సల్టెంటు.

"ఇతనికి ప్రస్తుతం ఏమీ లేదు" అని. "డిస్టిల్డ్‌వాటర్ ఇంజక్షన్ ఎస్. ఓ. ఎస్. ఇవ్వండి" అంది.

"అతని గుండెల మీద స్పష్టంగా వినిపిస్తున్న 'పెరికార్డియర్ రబ్' అతని పెరిగిన గుండె వ్యాధికి నిదర్శనం" అన్నాడు కన్సల్టెంట్.

చుక్కలూ. గీతలూ. గళ్ళూ, ఆరెంజి డ్రింక్. టాఫీల మైకంలో వున్న కుర్ర డాక్టరు కళ్ళు గిర్రున తిరిగాయి.

తను ఎర్ర పుస్తకంలో చదివి వినిపించిన వాక్యాలు ఎంతవరకు బాధ్యత వహించాయో అర్థంకాలేదు.

రెండవ నంబరు పేషెంటు విషయంలో జరిగిన సంఘటననీ, ఎర్ర పుస్తకాన్నీ, మన్‌మోహన్నీ పక్కపక్కన నిలబెడితే — తన మొహం వెలవెలబోతోంది.

నిజంగా మన్‌మోహన్‌కి ప్రస్తుతం గుండెజబ్బు ఏ మీ లే కుండా వుండడం అన్నది నిజమైతే—

ఈ ఆందోళనంతా మూసివేయబడినట్టున్న ఈ వాతావరణంలో బంధించడం వలన కలిగినదేనా?

ఇంత సోఫిస్టికేటెడ్‌గా. పకడ్బందీగా నిర్మించబడిన ఈ ఐసీసీయుల వుపయోగం ఇంతేనా?

మరి మూడవ పేషెంటు ఆనందంగా. హాయిగా. ధైర్యంగా ఇదేగోడల నీలి నీలి రంగులు చూసి మురిసిపోయి. కోలుకుని ఇంటికి వెళ్ళడం వీటివలన కాదా?! వీటి ప్రయోజనం తనకీ వుదయం అత్యున్నతంగా అన్పించలేదా?!!

చదివినవీ. నమ్మినవీ. శాస్త్రజ్ఞులు శాస్త్రీకరించినవీ తను రోగులకి వినిపించి. తను నమ్మి ఘోరంగా దెబ్బతిన్నాడు.

తన కర్తవ్యం ఏమిటి?

ప్రజలకి తను ఇవ్వవలసిన సందేశం ఏమిటి?

తనకి తన దేహమంతా సందేహంతో నిండిపోతే ఇంక సందేశ మేమివ్వగలడు?

తనకే తనే అత్యంత చిన్నదైన నీటి బిందువు కంటే చిన్నగా కన్పించి. ఎర్ర నర్సు పిల్లని ఆరెంజి డ్రింకుగాని, టాఫీగాని ఇవ్వమని అడగడం మర్చిపోయాడు కుర్ర డాక్టరు.

*